రైతు నేస్తం ద్వారా రైతులకు అవగాహన సదస్సు

జూన్ 16 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతునేస్తం అనే కార్యకమాన్ని అశ్వారావుపేట డివిజన్ లో 9 రైతు వేదికలలో ప్రారంభించారు. ఇంతకుముందే 5రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేయటమైనది. అంటే మొత్తం 14రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయంలో అదునాతన పద్ధతులను తెలుసుకొని లాభం పొందవచ్చు. రైతు భరోసా 2025 పథకాన్ని ప్రారంభించి అందులో భాగంగా రైతులను ఉద్దేశించి గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడారు. మన నియోజకవర్గంలో ఈ క్రింది రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ టీవీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం రైతులకు ఇవ్వబడింది. అదేవిధంగా ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమం ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేసిన రైతు వేదికల ద్వారా లైవ్ లో రైతులు వీక్షించవచ్చు. అదే విదంగా ఈ వానాకాలం 2025 రైతు భరోసా డబ్బులు ముఖ్యమంత్రి విడుదల చేసారు. రైతు భరోసా పధకం లో నియోజకవర్గం మొత్తం రైతులు 48,231 మంది రైతులు, 91.71కోట్లు రైతుల ఖాతాల్లో వేసే ప్రక్రియ మొదలయ్యింది. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ, రవి కుమార్ అజోలా ప్రాముఖ్యత, బయోచార్ తయారీ విధానం, కంపోస్ట్ నాడెప్ పద్ధతిలో తయారీ, ఇంకుడు గుంటల ప్రాముఖ్యత, నీటి కుంటల ఏర్పాటు అవసరం, మునగ సాగు తో లాభం, వర్షాధార పోడు పట్టా భూములో వెదురు సాగు అవసరం, జీవామృతం ఆవశ్యకత మొదలైన విషయాల గురుంచి రైతులకు ప్రదర్శన ద్వారా తెలియపర్చటమైనది. ఈ రైతు నేస్తం కార్యక్రమం లో ఏ ఏం సి చైర్పర్సన్ వాసం లక్ష్మి, రైతులు చిన్నంశెట్టి యుగంధర్, శ్రీరాముల ప్రసాద్, బుద్దె కోటేశ్వర రావు, ఆళ్ళ వెంకటేశ్వర రావు, పగడాల రాంబాబు, చిన్నంశెట్టి చిట్టిబాబు, అశ్వారావుపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, ఏం పి డి ఓ రవీంద్ర రెడ్డి, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏం పి ఇ ఓ రామా రావు, రైతు సోదరులు మరియు మహిళా రైతులు తమ సమీపంలోని రైతు వేదికలలో పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో హెల్త్ క్యాంపు

డాక్టర్ జోష్నారాణి

పర్వతగిరి, జూన్ 16 (వృదయం ప్రతినిధి): పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల లో సోమవారం డాక్టర్. జోష్నారాణి , యోగా టీచర్ రామకృష్ణ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ జోష్నారాణి మాట్లాడుతూ.... విద్యార్థినిలు తరచుగా ఈ వయసులో ఎదుర్కొనే పీసీఓడీ, పీసీఓఎస్ ప్రాబ్లమ్స్ ను ఏ విధంగా నివారించాలి దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ జోష్నారాణి వివరించారు. యోగ టీచర్ మాట్లాడుతూ. రామకృష్ణ అమ్మాయిలకు తరచూ ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను వాటిని అధిగమించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను, దానికి సంబంధించిన యోగాసనాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ వీణ విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు

రైతులను రాజులను చేయడమే భూభారతి గొప్ప చట్టం.

-భూభారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యలకు పరిష్కారం.
-తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య.

పర్వతగిరి, జూన్ 16 (వృదయం ప్రతినిధి): భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా న రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతీ సదస్సు కార్యక్రమంలో భాగంగా సోమవారం పర్వతగిరి మండల పరిధిలో జరిగిన రెవిన్యూ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు సిరిసిల్ల రాజయ్య పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తిసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్డ్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎంపీ సిరిసిల్ల రాజయ్య సభ ముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట స్వామి, మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి, రెవిన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

"మన ఆలోచన సాధన సమితి" జెండా ఆవిష్కరణ

తుంగతుర్తి/ శాలిగౌరారం: జూన్ 16 (వృదయం ప్రతినిధి) నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలో "మన ఆలోచన సాధన సమితి" జెండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గుణగంటి చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ... బీసీ ప్రజలు అగ్రవర్ణాల ఆదిపత్యంలో నలిగిపోతున్నారని అన్నారు. విద్య, ఉద్యోగ , రాజకీయాలలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని, ఇప్పటికైనా బీసీల ఆలోచన విధానం మారాలనే విధానంతో "మన ఆలోచన సాధన సమితి" జెండాను ఆవిష్కరించి తద్వారా బీసీలలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని , బీసీలంతా ఒక్కటవుదాం మన ఓటు మన బీసీలకే వేసుకొని రాజ్యాధికారం దిశగా అడుగులు వేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి చుక్కల సత్యనారాయణ, సుంచి శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ,ప్రింట్ మీడియా ఇంచార్జ్ యారల ప్రకాష్ ,రాము గుణగంటి కార్యవర్గ సభ్యుడు, నిమ్మల కృష్ణమూర్తి నల్లగొండ జిల్లా కార్యదర్శి , దొంతూరి శంకర్ గౌడ్ ,గురజాల మాజీ సర్పంచ్ ననుబోతు అంజయ్య , రంగు బిక్షం,కుమార్ ,సైదులు ,లింగస్వామి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే తెలంగాణ రైతుల ఖాతాల్లో డబ్బులు.

పర్వతగిరి,జూన్ 16 (వృదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రైతులకు అదిరిపోయే శుభవార్త అందింది. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో%% పెట్టుబడి సహాయాన్ని అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయాన్ని తెలంగాణ రైతన్నలకు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఈ రైతు భరోసా నిధులు జమ చేసే కార్యక్రమాన్ని ఇవ్వాల్టి నుంచి ప్రారంభించబోతున్నట్లు తెలుస్తోంది. వర్షాకాలం సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో%% రైతు భరోసా నిధులను విడుదల చేయబోతున్నట్లు కూడా నిన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ప్రకటన చేశారు. సోమవారం నుంచి రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు పడతాయని ఆయన ప్రకటించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో రైతు భరోసా నిధులు విడుదల చేయడంలో కాస్త ఆలస్యమైనప్పటికీ.. రైతులందరికీ న్యాయం చేస్తామని వెల్లడించారు. డబ్బులను ప్రతి రైతుకు అందేలా చేస్తామని వివరించారు. కాగా రైతు భరోసా కింద ఏడాదికి రెండు విడతలలో 12 వేల రూపాయల చొప్పున.. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోంది. ఇక మొన్నటి యాసంగి సమయంలో 3.5 ఎకరాల వరకే.. రైతు భరోసా విడుదల చేసిన ప్రభుత్వం ఇప్పుడు 10 ఎకరాల వరకు ఒకేసారి డబ్బులు జమ చేసే అవకాశాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. కొత్తగా అర్హత పొందిన రైతులకు నెలాఖరులో నిధులు.. విడుదల చేయబోతున్నట్లు తెలుస్తోంది. దింతో తెలంగాణ రైతులకు ఊరట లభించనుంది.

డి.వై.జి.ఎం పెర్సనల్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కె.వీ మోహన్ రావు

భద్రాద్రి కొత్తగూడెం జూన్ 16 (వుదయం ప్రతినిధి)సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ లో డివైజియం పర్సనల్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కె.వి మోహన్ రావు ను ,ఐ ఎన్ టి యు సి ,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి నాయకులు డివైజియం పర్సనల్ కె.వి మోహన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి బొకే ఇవ్వడం జరిగింది. అలాగే కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ కు బదిలీపై వచ్చిన మతిన్ హుస్సేన్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ,హరీష్ పర్సనల్ ఆఫీసర్లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మాట్లాడుతూ సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చూడాలని ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్, ఇంక్రిమెంటు ,రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు త్వరగా సెటిల్మెంట్ చేయాలని అలాగే కోటర్స్ సీనియారిటీని బట్టి ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూడాలని సింగరేణి సంస్థలో జరిగే కార్యక్రమాలను విజయవంతం అయ్యేలా చూడాలని ఐ ఎన్ టి యు సి ట్రేడ్ యూనియన్ ద్వారా సహాయ సహకారాలు తమ వంతుగా అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బూటిక రాజేశ్వర్ రావు, ఫీట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, గోపు కుమారస్వామి, ఈ .మోహన్ రెడ్డి, ఎండి సత్తార్ పాషా, సాగర్, సంఘురావు ,మల్లికార్జున్, సెంట్రల్ మరియు బ్రాంచ్ కార్యదర్శిలు సకినాల సమ్మయ్య ,సీతారామరాజు, శ్రీనివాస్ రెడ్డి, కొమరయ్య, శనిగరపు కుమార్, వెంకటస్వామి, నాయకులు బాబు ,నాగేశ్వరరావు ,రవీందర్, కె .నాగేశ్వరరావు ,కే. కుమార్, సత్యనారాయణ ఆలం, కుమార్ ,ప్రసాద్ ,కిషోర్, బత్తుల రవి, నాగరాజు, చంద్రావతి ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల పాలిట శాపంగా మారిన వానలు.

నాటిన గింజలు పోయినట్టే.. వాన దేవుడా కరుణించు.

పరకాల జూన్ 16 (వుదయం ప్రతినిధి):పరకాల ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు ఆశపడ్డ రైతన్నలు ముందస్తు వ్యవసాయ పనులను మొదలుపెట్టి ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు ఉన్నాయనె ఆశ తో పత్తి గింజలు కొనుగోలు చేసి విత్తనము నాటిన నుండి వర్షాలు లేక విత్తిన గింజ మొలకెత్తక అన్నమో రామచంద్ర అన్నట్టు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక కోల్డ్ స్టోరేజీలో నిలువ ఉంచిన సరుకులు కొనే నాథుడు లేక మరో పక్క వర్షాలు లేక రైతన్నలకు పెట్టుబడి రూపంలో అప్పిచ్చే ఆర్థి దారుడే కరువైపోయిన నెపద్యంలో ముందస్తు పెట్టుబడులు పెట్టి వర్షాలు లేక నాటిన విత్తనాలు మొలకెత్తక మళ్లీ విత్తనాలు కొనుగోలు చేసి నాటుకునే పరిస్థితి వచ్చిందని పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు అనే పరిస్థితి నుండి రైతులు తమ కుటుంబాలను కాపాడుకునే పరిస్థితి లేనట్లు ఆవేదన వ్యక్తపరిచారు.

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన ఏర్పాట్ల పరిశీల

జయశంకర్ భూపాలపల్లి జూన్ 16(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించనున్నందున సోమవారం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చెన్నాపూర్ లో ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని తెలిపారు.ఉదయం 8 గంటలకు హైదరాబాదులోని బేగంపేట్ ఉన్న ప్రజా భవన్ నుంచి ప్రయాణమై ఉదయం 11 గంటలకు భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చేరుకుంటారని తెలిపారు. అక్కడ అధికారులతో మరియు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారన్నారు.11:10 - 11:40 గంటల మధ్య చెన్నాపూర్ గ్రామంలో నిర్మితమైన 33/11 కె.వి. ఉపస్టేషన్‌ను ప్రారంభిస్తారని, అనంతరం 11:40 గంటలకు చెన్నాపూర్ నుంచి మంజూర్ కు ప్రయాణం అవుతారని అన్నారు.మధ్యాహ్నం 12 గంటల నుండి 12:45 గంటల వరకు మంజూర్ నగర్, భూపాలపల్లి మండలం, నవాబుపేట, చిట్యాల మండలం, ధర్మారావుపేట, ఘనపూర్ మండలంలో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.12:45 - 01:30 గంటల వరకు మంజూరు నగర్ లో జరిగే ప్రజాసభలో పాల్గొంటారని అన్నారు. అనంతరం భోజన విరామం ఉంటుందని 02:30 - 04:00 గంటల వరకు కెటీపీపీ గెస్ట్ హౌస్‌లో సింగరేణి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు.సాయంత్రం 4:00 గంటలకు జయశంకర్ భూపాలపల్లి నుండి ఖమ్మం జిల్లా ప్రయాణమవుతారని రాత్రి 7:30 గంటలకు ఖమ్మం చేరుకొని అక్కడ రాత్రి బస చేస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి జిల్లాలో జరుగుతున్న విద్యుత్, పరిశ్రమల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారని ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు

కందుకూరు సబ్‌స్టేషన్ కు 8ఎంవిఏ వరకు విద్యుత్ సామర్థ్యం పెంపు

సత్తుపల్లి జూన్ 16 (వుదయం ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని కందుకూరు, సబ్ స్టేషన్ 33/11కేవీ కు ఖరీఫ్ సిజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా రైతుల కోసం 5 ఎంవి ఏ నుండి 8ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ పెంచటం జరిగిందని ఎస్ ఈ శ్రీనివాస చారి తెలిపారు. కార్యక్రమంలో డిఈ ఎం ఆర్ టీ భద్రు పవార్ డి ఈ ఆపరేషన్ ఎల్ రాములు నాయక్ ఏడిఈ ఆపరేషన్ ప్రసాద్ బాబు ఏఈ లు అంకారావు అనిల్ కుమార్ ట్రాన్స్కో సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష, 1000 రూపాయల జరిమాన.

-నర్సంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రఘుపతి.

నర్సంపేట జూన్ 16 (వుదయం ప్రతినిధి) నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ. 15-06-2025 రోజున నర్సంపేట పట్టణంలో వాహనాల తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఈసం నరేందర్ వెంకన్న, 32సం,, ఫోటోగ్రాఫర్ మట్టేవాడ, గూడూరు మండలం అతను మద్యం సేవించి వాహన నడుపుతూ పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడినాడూ. మద్యం సేవించి వాహన నడిపిన నరేందర్ ను ఈరోజు 16.06.2025 నాడు న్యాయస్థానం ముందు హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కొత్త లక్ష్మినారాయణ నరేందర్ కి 03 రోజుల జైలు శిక్షతో పాటు 1000 రూపాయల జరిమానా విధించినట్టు ఇన్స్పెక్టర్ రఘుపతి తెలియజేశారు. నరేందర్ను జైలు కు తరలించి అంటే తెలియజేశారు. వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడిపితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏసిబీ కి దొరికిన ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని సర్వీస్ నుండి తొలగించాలి.

ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి టి,ఎల్ రవి.

జూన్ 16 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి) ములుగు :- ఎసిబికి దొరికిన ములుగు జిల్లా శాఖ విద్యశాఖ అధికారి పాణిని సర్విస్ నుండి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని అవినీతి అక్రమాల గురించి గతంలో అనేకసార్లు పై అధికారులకు, తెలియజేసినప్పటికి చర్యలు తీసుకోలేదని,దాని ఫలితమే నేడు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోనే నిస్సిగ్గుగా, బరితెగించి లంచం తీసుకుంటూ , ఏసిబికి పట్టబడి జిల్లా విద్యాశాఖ పరువును బజారుకీడ్చారని తెలియజేశారు. పాఠశాలల్లో విద్యాబోధనకు దూరమైన కొంతమంది ఉపాధ్యాయులను దళారులుగా ఏర్పాటు చేసుకొని జిల్లా విద్యాశాఖాధికారి గత మూడు సంవత్సరాల నుండి విచ్చలవిడిగా అవినీతికి పాల్పడ్డాడని ఇతని అవినీతి అక్రమాల పై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని కోరారు.ఉపాధ్యాయుల సర్దుబాటు, బదిలీలు, పదోన్నతులలో అక్రమాలకు పాల్పడ్డారని,అక్రమ వసూళ్లకు తెగబడ్డారని తెల్పారు.ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయులను మైదాన ప్రాంతాలకు సర్దుబాటు చేసి వసూళ్లకు పాల్పడి ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు విద్యను దూరం చేసిన నీచ చరిత్ర ములుగు జిల్లా విద్యాశాఖాధికారిదని తెలియజేశారు.అవినీతి పరుల కోటరిగా నున్న జిల్లా విద్యాశాఖను సమగ్రంగా ప్రక్షాళన చేయనిచో భవిష్యత్తులో ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు.

భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్

పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు.

పరకాల జూన్ 16 (వుదయం ప్రతినిధి): మాదారం గ్రామ శివారు గల భూముల సమస్యల తీర్చేందుకే భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా పాలన -ప్రగతి బాట భూ భారతి చట్టం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సుల వలన ప్రజలు త్వరగా లబ్ధి పొందుతారని భూభారతి చట్టంలోని అంశాలను, సందేహాలను వివరిస్తూ రైతులకు భూమి సమస్యలు పరిష్కరించి రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పిస్తుంది. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం, హెచ్చుతగ్గులు, వారసత్వ భూములను, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు సర్వేనెంబర్లు దొరకపోవడం, మిస్సింగ్ పట్టా పాసుబుక్కులు లేకపోవడం, సాదాబైనామా కేసులు, హద్దులు నిర్ధారణ, భూ సమస్యలను భూ సేకరణ కేసులను తదితర భూ సమస్యలు సంబంధించిన దరఖాస్తులను ఈ రెవెన్యూ సదస్సులలో స్వీకరించి భూభారతి రెవెన్యూ సదస్సు కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది అని అన్నారు. మంగళవారం రోజున భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా పరకాల శివారుకు సంబంధించిన ఎటువంటి భూ సమస్యలు ఉన్న రైతు వేదిక, పరకాల వ్యవసాయ మార్కెట్ యందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆర్జీలు స్వీకరించబడతాయనీ అని అన్నారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి గ ఉప తాసిల్దార్, ఆర్ ఐ, సమన్వయ కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, పోరండ్ల వేణు, మార్క్ అభినయ్, బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మండల అధ్యక్షుడిని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్.

నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 16 నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ కు ప్రమాదంలో కాలికి గాయం అయిన విషయం తెలుసుకున్న జిల్లా బిజెపి అధ్యక్షులు గంటా రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి నర్సంపేట లో వారిని పరామర్శించి వైద్యుల సూచనలతో తగు జాగ్రత్తలు తీసుకొని, త్వరగా కోలుకోవాలని మీకు అండగా మేము ఉంటామని భరోసా అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, గడల కుమార్, బిజెపి నాయకులు కట్ల రామచంద్ర రెడ్డి, నియోజకవర్గ మండల అధ్యక్షులు సందీప్, నాయిని అశోక్, రాధరపు అశోక్, జూలూరు మనీష్, అచ్చ దయాకర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, మురహరి విజయ్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఏకైక లక్ష్యం

పరకాల జూన్ 16 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని దీంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోజున పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వర అలయకమిటి చేర్మెన్ కొలుగురి రాజేశ్వర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సోధా అనిత రామకృష్ణ పంచగిరి జయమ్మ సమన్వయకమిటి సభ్యులు చిన్నాల గోనాథ్ పురండ్ల వేణు శ్రావణ్ రఘుపతి గౌడ్ అనిల్ జాఫర్ రాజు శివ ఎండీ. యాకుబ్ పాషా , వార్డ్ ఇంచార్జ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు దార్న వేణుగోపాల్,సిలువేరు చిరంజీవి సుమలత కృష్ణ వెలదండి సురేష్, సుమన్ వార్డ్ అఫిసర్ బాషబోయిన మొగిలి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

రాయపర్తి జూన్ 16 (వుదయం ప్రతినిధి):మండలం,కొండాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల,ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో,లబ్ధిదారులు,స్థానిక నాయకులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూఅర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇల్లు అందిస్తుందని మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రేడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు, మొదటి విడతగా నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఎంతో ప్రభుత్వం అందిస్తున్నట్టు రానున్న రోజుల్లో లబ్ధిదారులందరికీ ప్రభుత్వం ఇండ్లు అందిస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలోఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, మండల ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

పంట సాగు చేసే సమయానికి రైతు భరోసా నిధులు విడుదల.

-గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు10 సంవత్సరాలలో చేయలేని రుణమాఫీ ఒక సంవత్సరంలో చేసి చూపించాం.

-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి.

పరకాల జూన్ 16 (వుదయం ప్రతినిధి) ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని స్థానిక రైతులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరంలోపే దాదాపు 78 వేల కోట్లు రైతుల సంక్షేమానికి ఖర్చు చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో రైతాంగం సుభిక్షంగా ఉండేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేయని పథకాలను ఇప్పటికే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసి వివిధ రాష్ట్రాలకు దశ దిశ చూపించింది అన్నారు. రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, అన్ని రకాల పంటలను మద్దతు ధర కొనుగోలు, సబ్సిడీపై సూక్ష్మ సేంద్రియ పరికరాల సరఫరా చూస్తున్నామన్నారు. ప్రభుత్వం పంట సాగు చేసే సమయానికి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఆత్మకూరు మండలంలోని రైతులకు 11201 మంది రైతులకు 10కోట్ల12 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రైతు బీమా పథకం ద్వారా 44 మంది రైతులకు 2కోట్ల 20 లక్షలు పంపిణీ చేశామన్నారు.అలాగే దేశ చరిత్రలో 2 లక్షల లోపు రుణమాఫీ చేసి చారిత్రక నిర్మాణాన్ని సృష్టించామని అన్నారు. రైతు రుణమాఫీ ద్వారా సంగెం మండలంలోని 4799మంది లబ్ధిదారులకు 23కోట్ల77లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు.సన్న వడ్లకు రూ 500 బోనస్ ద్వారా 837 మంది రైతులకు 137.83 లక్షల రూ,అలాగే సబ్సిడీ ద్వారా జీలుగా విత్తనాలను పంపిణీ చేశామన్నారు.వ్యవసాయ రైతుల యొక్క ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రైతు భరోసా పథకానికి నిధులు విడుదల చేసిన సందర్భంగా పరకాల నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సమాజంలోని రుగ్మతలను రూపుమాపేది నాటక రంగం.

- కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

పర్వతగిరి జూన్ 16 (వుదయం ప్రతినిధి): సమాజంలోని నెలకొన్న మూఢనమ్మకాలు, వరకట్నం, మహిళలు, బాల బాలికలపై హింస, తదితర సామాజిక రుగ్మతలను రూపుమాపేది నాటక రంగమేనని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ మరియు చలనచిత్ర నాటక రంగ అభివృద్ధి సంస్థ హైదరాబాద్ సౌజన్యంతో వరంగల్ జిల్లా రంగస్థలం కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నగరంలోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియంలో జరుగుతున్న 16వ జాతీయస్థాయి నాటక పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈగ మల్లేశం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ...నాటక రంగాన్ని భావితరాలకు అందించేందుకు కళాకారులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ప్రజలు కళాకారులను ఆదుకోవాలని అన్నారు. యువత సన్మార్గంలో నడిపించేది నాటక రంగమే అన్నారు. సమాజంలో జరుగుతున్న రుగ్మతలను ప్రజలకు కళ్ళకు కనిపించేటట్టు చూపించేది నాటక రంగమేనన్నారు. తాను గత 25 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కళాకారులను ప్రోత్సహిస్తూ కళామండలి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో కళాకారులను అన్ని విధాల ఆదుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నాటక రంగ అధ్యక్షులు కాజీపేట తిరుమలయ్య,కార్యవర్గ సభ్యులు అందరూ ఈగ మల్లేశం ను ఘనంగా సన్మానించారు.

బోర్ వెల్స్ మంజూరు చేయాలని ఐటీడీఏ పీవో కు వినతి పత్రం

జయశంకర్ భూపాలపల్లి జూన్ 16(వుదయం ప్రతినిధి) ఆదివాసులకు బోర్ వెల్స్ మంజూరు చేయాలని ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్ర మిశ్రా కు వినతి పత్రం అందించినట్లు ఆదివాసి వికాస పరిషత్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎంపీపీ గురుసింగ బాపు సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు భూపాలపల్లీ జిల్లా లోని ఆదివాసీలకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం క్రింద బోర్ వెల్స్ మంజూరు చేయాలని వినతి పత్రం కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కుడిమెత చిన్న సమ్మయ్య దోర, మాజీ ఉపసర్పంచ్ దూనే సమ్మయ్య రవితేజ, ఆదివాసీలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు.

-నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ న్యూఢిల్లీ బృందంకు వర్చువల్ ద్వారా అవగాహన.

ఖానాపురం జూన్ 16 (వుదయం ప్రతినిధి) గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్న సమాచారమును వర్చువల్ ద్వారా నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ న్యూఢిల్లీ బృందంకు వివరించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి తెలిపారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని సబ్ సెంటర్ పరిధిలోని ప్రజలకు అందజేస్తున్న వైద్య సేవలను వారికి ఇచ్చే వివిధ రకాల మందులను నేషనల్ హెల్త్ మిషన్ డిస్టిక్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అర్చన, నేషనల్ హెల్త్ మిషన్ డిస్టిక్ కోఆర్డినేటర్ అనిల్, సబ్ సెంటర్ పరిధిలోని ల్యాబ్ ను వివిధ రకాల మెడిసిన్స్ను, సబ్ సెంటర్ ప్రాగణాన్ని సబ్ సెంటర్ లోని ప్రతి అనువును క్షుణంగా పరిశీలించి వర్చువల్ గా నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ న్యూఢిల్లీ బృందం తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సత్య శారద, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల అనుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్లో వన్ లో ఎన్ఎస్ వర్చువల్ అసెస్మెంట్ ప్రోగ్రాం నిర్వహించి సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాల ప్రజలకు అందజేస్తున్న వైద్య ఆరోగ్య సేవలు గర్భిణీ స్త్రీల సేవలు ప్రసవానంతర సేవలు కుటుంబ నియంత్రణ సేవలు వ్యాధి నిరోధక టీకాలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నాన్ కమ్యూనికబుల్ డిసీజెట్టి బి లెప్రసీ మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాకు ఫైలేరియా లాంటి కార్యక్రమాలపై ప్రజలకు వైద్య పరంగా చేస్తున్న నాణ్యమైన సేవలను నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ న్యూఢిల్లీ బృందంకు వర్చువల్ వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, కమ్యూని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య,ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి,హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, ఏఎన్ఎంలు రాగం సునీత, రమాదేవి, రమ్య,విజయ, విజయరాణి, భార్గవి , హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్ రెడ్డి, గొడిశాల భాస్కర్ఆ శా కార్యకర్తలు భారతి, కవిత, కౌసల్య,శ్రీలత, సుజాత, కావేరి, పార్వతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన బిజెపి రాష్ట్ర నాయకులు.

పరకాల జూన్ 16 (వుదయం ప్రతినిధి: ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షులు నానమ్మ మాదిరెడ్డి యశోద ఇటీవల అనారోగ్యంతో మరణించగా మరియు మల్కపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు నర్వ వెంకటయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించిన ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, మాజీ అధ్యక్షులు ఇర్సుల్ల సదానందం, మండల కార్యదర్శి వజ్ర రవికుమార్,బూత్ అధ్యక్షులు మాదిరెడ్డి సురేందర్, అల్లె మహేందర్ ,గోనె రాజకుమార్, వేముల సాయి రెడ్డి, ముద్దెర గోపాల్ ,కందికొండ ప్రవీణ్, మామిడిపల్లి పోచయ్య, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ని కలిసిన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్

రాయపర్తి జూన్ 16 (వుదయం)ప్రతినిధి): రాయపర్తి పోలీస్ స్టేషన్ కు ఇటివల నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన ముత్యం రాజేందర్ ను రాయపర్తి టౌన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోండి.

-ప్రజా నాయకుడు ఆకుల సతీష్

కుత్బుల్లాపూర్, జూన్ 16,(వుదయం ప్రతినిధి),దుండిగల్ మండలం, బరంపేట గ్రామంలో సర్వేనెంబర్ 166/15 నందు 4.08 ఎకరాల లావణ్య పట్టా భూమి బొద్దుల లక్ష్మయ్య, నరేష్, మహేష్ అనే వ్యక్తులకి ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఈ సర్వే నెంబర్ నందు మన్యం సత్యనారాయణ అనే వ్యక్తి రెవెన్యూ ఎన్వోసీ లేకుండా ప్రభుత్వ భూమిలో గెస్ట్ హౌస్ నిర్మాణం పై మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన నామమాత్రంగా కూల్చివేసి రెవెన్యూ అధికారులు సహకరించడం, అదేవిధంగా హైకోర్టు నుంచి గెస్ట్ హౌస్ ఆక్రమణ నిర్మాణదారులకు తీర్పు వచ్చేవరకు చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేస్తున్న ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని లావణ్య పట్టాదారులు కాకుండా మన్యం సత్యనారాయణ లావణ్య పట్టా భూమి లో నిర్మాణాలపై ఏవిధంగా చర్యలు తీసుకోవద్దని కోర్టుకు వెళ్లడం ఎలా జరుగుతుందని తక్షణమే లావణ్య పట్టా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ మన్య చౌదరికి ఫిర్యాదు చేయడం జరిగిందని అదేవిధంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నందు సర్వే నెంబర్ 283లో పత్తికుంట ఎఫ్టిఎల్ నందు సప్తపది ఫంక్షన్ హాల్ ఎస్సార్ కాలేజ్ భవనాలు ఆక్రమించుకొని నిర్మించడం కాకుండా చెరువు నందు రోడ్డు వేయడంపై ఫిర్యాదు చేయడమే కాకుండా 2021 లో సప్తపది ఫంక్షన్ హాల్ ని రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారుల సమక్షంలో సీజ్ చేసిన, అక్రమంగా సీజ్ తొలగించిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందని ఈ విధంగా ఒక వైపు లావణ్య పట్టా భూమి మరొకవైపు పత్తికుంట చెరువు ఆక్రమణ పై పూర్తి ఆధారాలతో ప్రజావాణి నందు కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అరుణ్ రావు, చందు, పూర్ణచందర్రావు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు చేసిన అనంతగిరి పోలీసులు

-గజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్.

-నిందితుల వద్ద కేజీ తొమ్మిది వందల గంజా,మూడు సెల్ ఫోన్లు స్వాధీనం.

-నిందితుల వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించిన కోదాడ డి ఎస్పీ శ్రీధర్ రెడ్డి.

కోదాడ టౌన్ జూన్ 16(వుదయం) కోదాడ నియోజకవర్గ పరిధిలోని అనంతగిరి గ్రామ శివారులో గల చాకలి గట్టు వద్ద గంజా సేవిస్తూ పట్టుబడ్డ నిందితుల వివరాలను కోదాడ డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. చాకలి గట్టు వద్ద గంజా తీసుకుంటున్నారని సమాచారం మేరకు అనంతగిరి ఎస్సై నవీన్ సిబ్బందితో సహా వెళ్లి నిందితుల వద్ద నుండి ఒక కేజీ తొమ్మిది వందల గంజాయిని,మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని విచారించగా నేరస్తులు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. కనగాల సతీష్,షేక్ సైదాబాబు,బడేటి వెంకటేష్,చెవుల శ్రీకాంత్ లు ఒకరికొకరు మిత్రులని గంజా సేవించే అలవాటు ఉండటం తో మిర్యాలగూడెం కి చెందిన భానుప్రకాష్ అనే వ్యక్తి వద్ద నుండి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ నెల ఎనిమిదవ తేదీ న ఖానాపురం గ్రామానికి చెందిన కణగాల సతీష్ అనే వ్యక్తి మిర్యాలగూడ కి చెందిన భాను ప్రకాశ్ వద్ద కేజీ గంజాయిని పది వేల రూపాయలకు కొనుగోలు చేయగా మిగిలిన ముగ్గురు తలా మూడు వందల గ్రాముల గంజాయి మూడు వేలకు కొనుగోలు చేసి సేవించేందుకు చాకలి గట్టు వద్దకు వెళ్లగా పక్కా సమాచారం తో ఎస్సై నవీన్ దాడి చేసి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు.నిందితులు ఒకరి నొకరు ఫ్రెండ్స్ కావడం తో గంజాయి కొనుగోలు చేస్తూ స్పాట్ కి ఎప్పుడు రావాలని చరవాణిలో సమాచారం చేరవేసుకున్నట్లు తెలిపారు.నిందితుల వద్ద 47500 రూపాయల విలువగల గంజాయి మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నామని,భాను ప్రకాశ్ అనే వ్యక్తి పరారీ లో ఉన్నాడని, సతీష్ సైదాబాబు,వెంకటేష్,శ్రీకాంత్ లను రిమాండ్ కి పంపినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి,అనంతగిరి ఎస్సై నవీన్,తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ను తిరిగి అప్పగింత

జయశంకర్ భూపాలపల్లి జూన్ 16(వుదయం ప్రతినిధి) పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను తిరిగి బాధితునికి అప్పగించినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండలం ఎంకపల్లి గ్రామానికి చెందిన చింత సురేందర్ రైతు తనకు చెందిన రెడ్ మీ కంపెనీ 13సి మోడల్ మొబైల్ ఫోను పోగొట్టుకున్నాడు ఈ విషయం పై మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను బాధితునికి అప్పగించినట్లు పేర్కొన్నారు.

బోనమెత్తిన ఆడబిడ్డలులి

అన్నపురెడ్డిపల్లి జూన్ 16: (వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని రాజపురం గ్రామంలో కురుమలు ఆరాధ్య దైవం అయిన బీరప్ప,కామరతి విగ్రహ ప్రతిష్ట,కళ్యాణం ఈ నెల 2వ తేదీన ఎంతో ఘనంగ నిరభించుకొని వదహారు రోజులు తరువాత సోమవారం గ్రామంలో గల ఆడబిడ్డలు బోనమెత్తుకొని మేళతాళాలతో సాంప్రదాయ నృత్యాలతో ఎంతో సందడిగా దేవాలయం వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు.గ్రామంలో చిన్నారులు పెద్దలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

తెలంగాణ ప్రభుత్వం సీఎం

"రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ రైతులతో ముఖాముఖి.

పర్వతగిరి,జూన్ 16 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ఏర్పాటు చేసిన కొత్త రైతు వేదికల ద్వారా రైతు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు సోమవారం 4.00 గంటలకు రైతు వేదికలతో ప్రత్యక్ష వీడియో లింకు ద్వారా సీఎం రైతు నేస్తం కార్యక్రమంలో రైతులతో నన్నిహితంగా ముచ్చటించినారు ఆయన ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి రైతు సమస్యల గురించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ పర్వతగిరి మండలం లో వడ్లకొండ,పర్వతగిరి,ఏనుగల్లు,వేదికలలో ప్రభుత్వ అధికారులు పర్వతగిరి మండల స్పెషల్ ఆఫీసర్ ఎన్. నీరజ, డి ఆర్ ఓ విజయలక్ష్మి,వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ తహసిల్దార్ వెంకటస్వామి, ఏఈవోలుశ్రీకాంత్ రెడ్డి, రైతులు పాల్గొని ముఖ్యమంత్రి సలహాలు సూచనలు వీక్షించారు